క్లుప్తంగా

వర్మీకంపోస్టు యార్డుల పరిశీలన



రావణాపల్లిలో వర్మీకంపోస్టు యార్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రసాద్

కొయ్యూరు: మండలంలోని రత్నంపేట, రావణాపల్లి గ్రామాల్లోని వర్మీకంపోస్టు యార్డులను ఎంపీడీవో ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద కేంద్రాల(వర్మీకంపోస్టు యూనిట్)ను వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయా కేంద్రాల మరమ్మతు పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్లను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అడ్డతీగల: గంగవరం ఫీడర్ 33 కెవి లైన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అడ్డతీగల, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ రంపచోడవరం డివిజన్ ఈఈ గాబ్రియేల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆయా మండలాలకు ఆయా సమయాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

డుంబ్రిగుడ: మండలంలోని 11కేవీ విద్యుత్ లైన్ అరకు(అంజోడ) ఫీడర్ పరిధిలో స్తంభాల ఏర్పాటు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు పాడేరు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎ.వి.ఎస్.ఎం.అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ అరకులోయ, పాండ్రంగిని, ఎండపల్లివలస, రవ్వలగుడ, సరభగుడ, పద్మాపురం, అరకు సంతబయలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.


ఆత్మీయ సత్కారం



మహేశ్వరరావును సత్కరించిన చింతపల్లి ప్రాంతీయ ఆస్పత్రి వైద్యులు

చింతపల్లి: చింతపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం పూర్వ డీసీఎస్, విశ్రాంత డీఎంహెచ్‌ఓ మహేశ్వరరావును గురువారం చింతపల్లి ప్రాంతీయ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. మహేశ్వరరావు గతంలో చింతపల్లి సామాజిక ఆరోగ్యకేంద్రం పర్యవేక్షక వైద్యాధికారిగా పనిచేశారు. పదోన్నతిపై ఆయన పశ్చిమగోదావరి జిల్లా డీఎంహెచ్‌వోగా వెళ్లారు. ఆయన వ్యక్తిగత కారణాలతో స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం స్వగ్రామంలో ఉంటున్న మహేశ్వరరావు దంపతులను చింతపల్లి ప్రాంతీయ ఆస్పత్రి వైద్యులు ఘనంగా సత్కరించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ఇందిరాప్రియాంక, డాక్టర్ చంద్రశేఖర్, భారతి, రుక్మిణి, రమేష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు



బోరు రిపేర్ పనులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి

ముంచంగిపుట్టు: గిరిజన గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా సమ్మర్ క్రాష్ కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకుంటున్నట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని ఐసీడీఎస్ క్వార్టర్స్ వద్ద గురువారం నిర్వహించిన బోర్లు మరమ్మతు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాడైన బోరులపై సమాచారం అందజేస్తే బాగుచేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని, గిరిజనులంతా సహకారించాలని ఆయన కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, బోర్లు మెకానిక్‌లు పాల్గొన్నారు.

రహదారి సౌకర్యం కల్పించాలి

కొయ్యూరు: మండలంలోని మంప పంచాయతీ గొడుగులమ్మబందకు రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలినడకన రాకపోకలు సాగించాల్సి వస్తోందని, అత్యవసర సమయాల్లో రోగులను డోలీమోత ద్వారా తరలించాల్సి వస్తోందని వాపోతున్నారు. సమస్య పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు వినతులిచ్చినా స్పందించడం లేదంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

- పాడేరు డివిజన్‌లో తరలివచ్చిన ఉపాధ్యాయులు
- రంపచోడవరం, చింతూరు డివిజన్‌లలో బారులు తీరిన పట్టభద్రులు
- సజావుగా పోలింగ్



పెదబయలులో ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు



జి.మాడుగులలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పాడేరు జేసీ అభిషేక్ గౌడ



డుంబ్రిగుడ పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏఎస్పీ పంకజ్ కుమార్‌మీనా



రంపచోడవరం జూనియర్ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు



జి.మాడుగులలో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం వద్ద క్యూ కట్టిన ఓటర్లు



చింతపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సూచనలిస్తున్న చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా



అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గేటు వద్ద పోలీసు బందోబస్తు



ముంచంగిపుట్టు నుంచి బ్యాలెట్ బాక్సులను తరలిస్తున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది



మారేడుమిల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో విశ్వనాథ్



గంగవరం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు



హుకుంపేట పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు

పాడేరు : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు అరకు, పాడేరు డివిజన్‌లలోని 11 మండలాల్లో గురువారం ప్రశాంతంగా జరిగాయి. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.

అరకులోయటౌన్ /అనంతగిరి(అరకులోయటౌన్): అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్‌ద్రార్ ఎం.వి.వి.ప్రసాద్ పర్యవేక్షించారు. సీఐ సీఐ ఎల్.హిమగిరి నేతృత్వంలో ఎస్‌ఐ గోపాలరావు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో 87.31శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.అనంతగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఇన్‌చార్జి తహసీల్దార్ మాణిక్యం పర్యవేక్షించారు. మండలంలో 90.32శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు

డుంబ్రిగుడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో జరిగిన ఎన్నికలను పోలింగ్ అధికారి బి.గణేష్, ఇన్‌చార్జి తహసీల్దార్ ముజీబ్ పర్యవేక్షించారు. ఎస్‌ఐ కె.పాపినాయుడు బందోబస్తు ఏర్పాటుచేశారు. మండలంలో 93.42శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.

పెదబయలు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో జరిగిన ఎన్నికలను తహసీల్‌ద్రార్ రంగారావు, ఎంపీడీవో పూర్ణయ్య పర్యవేక్షించారు. మండలంలో 90శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు. స్థానిక ఎస్‌ఐ రమణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముంచంగిపుట్టు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో జరిగిన ఎన్నికలను తహసీల్దార్ నర్సమ్మ, జోనల్ అధికారి వి.మురళీలు పర్యవేక్షించారు. మండలంలో 86శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు.

చింతపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికలను ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా పరిశీలించారు. ఆయన వెంట అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణరెడ్డి ఉన్నారు. చింతపల్లి సీఐ వినోద్‌బాబు, అదనపు ఎస్‌ఐ వెంకటరమణలు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో 85శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు.

గూడెంకొత్తవీధి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికలను తహసీల్దారు రామకృష్ణ పరిశీలించారు. సెక్టార్ అధికారి బాబు, ఎస్‌ఐ అప్పలసూరి తదతరులున్నారు. మండలంలో 86.99శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు.

జి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికలను తహసీల్దార్ జి.రాజ్‌కుమార్ పరిశీలించారు. కేంద్రాన్ని పాడేరు జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజె అభిషేక్ గౌడ సందర్శించారు. ఎస్‌ఐ షణ్ముఖరావు అధ్వర్యంలో పోలీస్ గస్తీ ఏర్పాటు చేశారు. మండలంలో 98శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు.

కొయ్యూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికలను తహసీల్దార్ ప్రసాద్, డీటీ కుమారస్వామి, ఎంపీడీవో ప్రసాద్, వీఆర్వో సత్యనారాయణ తదితరులు పర్యవేక్షించారు. మండలంలో 90శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు.

చింతూరు: రంపచోడవరం నియోజకవర్గంలోని ఉభయ తూర్పుగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఎన్నికలను అధికారులు పర్యవేక్షించారు. మండలంలోని 80.15 శాతం పోలింగ్ నమోదైనట్టు తెలిపారు. కూనవరం మండలంలో పోలింగ్ 77.95 శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు. ఎటపాకలో 88.11 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు ప్రకటించారు.

రంపచోడవరం: స్థానిక కళాశాలలో జరిగిన ఎన్నికలను అధికారులు పర్యవేక్షించారు.

మారేడుమిల్లి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో జరిగిన ఎన్నికలను ఎంపీడీవో శ్రీనివాస విశ్వనాథ్, తహసీల్దార్ టి.బాలాజీ, ఎస్‌ఐ షేక్ సాధిక్ తదితరులు పర్యవేక్షించారు. మండలంలోని 84 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.

గంగవరం: స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జరిగిన ఎన్నికలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, వీఆర్వోలు రవికుమార్, వెంకన్నదొర, పంచాయతీ కార్యదర్శి అజయ్ పర్యవేక్షించారు. రంపచోడవరం డీఎస్పీ ప్రశాంత్‌కుమార్ పరిశీలించారు. మండలంలోని 78.52 పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.

వై.రామవరం: మండల కేంద్రంలో జరిగిన ఎన్నికలను తహసీల్దార్ పి.వేణుగోపాల్ పర్యవేక్షించారు. సీఐ బి.నరసింహమూర్తి, ఎస్‌ఐ బి.రామకృష్ణ బందోబస్తు ఏర్పాటుచేశారు. మండలంలోని 80 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.

అడ్డతీగల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో జరిగిన ఎన్నికలను తహసీల్దార్ కొమరం సూర్యారావు పర్యవేక్షించారు. మండలంలోని 79.36 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.

రాజవొమ్మంగి: స్థానిక ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జరిగిన ఎన్నికలను ఎంఈవో సూరయ్యరెడ్డి, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, అధికారులు చక్రధర్, ప్రదీప్, సూర్యకాంతం పర్యవేక్షించారు. సీఐ సన్యాసినాయుడు, ఎస్‌ఐ నరసింహమూర్తి బందోబస్తు ఏర్పాటుచేశారు. మండలంలోని 75 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.

మోతుగూడెం: వై రామవరం మండలం అప్పర్ పార్ట్‌లో డొంకరాయిలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్‌మీనా పరిశీలించారు. డొంకరాయి ఎస్‌ఐ శివకుమార్ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇక్కడ నూరుశాతం పోలింగ్ జరిగినట్టు అధికారులు తెలిపారు.

వి.ఆర్.పురం: స్థానిక ఎంపీడీవో కార్యలయం ప్రాంగణంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలను తహసీల్దార్ సరస్వతి, ఆర్‌ఐ రామకృష్ణ పర్యవేక్షించారు. చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా పరిశీలించారు. ఎస్‌ఐ సంతోష్‌కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని 88.10 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.



అడ్డతీగలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సూర్యారావు



చింతూరులో ఓటుహక్కు వినియోగించుకుంటున్న యువతి



కొయ్యూరు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జోనల్ అధికారి బాబు



అనంతగిరిలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ మాణిక్యం



గూడెంకొత్తవీధిలో ఓటు వేసేందుకు వచ్చిన ఉపాధ్యాయులు

ఎట్టకేలకు అందుబాటులోకి యూపీఐ సేవలు

- పెట్రోల్ బంకులో ఫోన్‌పే ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న వాహనచోదకులు
- సాక్షి కథనానికి స్పందన

సాక్షి ఎఫెక్ట్..



లుంగాపుట్టు పెట్రోల్ బంకులో యూపీఐ పేమెంట్ చేస్తున్న వాహనదారుడు

ముంచంగిపుట్టు: మండలంలోని వనభసింగి పంచాయతీ లుంగాపుట్టు పెట్రోల్ బంకులో యూపీఐ సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను 'సాక్షి' వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా పెట్రోల్ బంకులో ఫోన్‌పే లేకపోవడంతో 'నిలిచిన యూపీఐ సేవలు..తప్పని అవస్థలు' శీర్షికతో గురువారం 'సాక్షి'లో వార్త ప్రచురితమైంది. దీనిపై పెట్రోల్ బంకు యాజమాన్యం స్పందించింది. ఈ సందర్భంగా హెచ్‌పీ బంకు నిర్వాహకుడు సీతారామయ్య 'సాక్షి'తో మాట్లాడుతూ ఫోన్ పే యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రతి వాహనచోదకులు హెచ్‌పీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా పేమెంట్ చేస్తే రూ.100లకు రూ.3లు రాయితీ కలుగుతుందని, దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తుప్పలతో తప్పని తిప్పలు



బంగారుమెట్ట రహదారిలో ఇరువైపులా పెరిగిన తుప్పలు

పాడేరు రూరల్: మండలంలో కాడెలి గ్రామం మీదుగా బంగారుమెట్ట వెళ్లే రహదారికి ఇరువైపులా భారీగా తుప్పలు పెరిగాయి. దీంతో వాహనచోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గం మీదుగా జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. బంగారుమెట్ట వెళ్లే రహదారిలో భారీగా పెరిగిన తుప్పల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనచోదకులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జంగిల్ క్లియరెన్స్ చేయాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టి తుప్పలను తొలగించాలని స్థానికులతో పాటు వాహనచోదకులు కోరుతున్నారు.

గ్రామాల్లో ఉల్లాసంగా తీర్థ మహోత్సవాలు



పరుగు పందెంలో దౌడు తీస్తున్న గుర్రం

కె.కోటపాడు: గుల్లేపల్లిలో సీతారాముల తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుండి సీతారాముల ఆలయంలో భక్తులు పూజలు చేశారు. జిల్లా స్థాయి గుర్రం పరుగు పందేలు నిర్వహించి విజేతలకు నగదు పురస్కారం అందించారు.

కె.జె.పురంలో కర్రి రామునాయుడు తీర్థం..

మాడుగుల రూరల్: మండలంలోని కె.జె.పురం నుంచి అప్పలరాజుపురం పోవు రహదారిలో గల కీర్తిశేషులు కర్రి రామునాయుడు విగ్రహం వద్ద గురువారం తీర్థం నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యుల సారథ్యంలో విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అన్నసమారాధన జరిగింది. డాక్టర్ రాపేట రాజుబాబు దంపతులు తదితరులు హాజరయ్యారు.

7న క్షౌర వృత్తిదారుల సదస్సు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న క్షౌరవృత్తిదారులు

రాజవొమ్మంగి: రంపచోడవరంలోని మార్చి 7న జరగనున్న క్షౌ రవృత్తిదారుల సదస్సును విజయవంతం చేయాలని మండల కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీసీ కమ్యూనిటీ హాలులో గురువారం క్షౌ రవృత్తిదారుల మండల కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు త్రిమూర్తులు మాట్లాడుతూ ఏజెన్సీలో తరతరాలుగా క్షౌ రవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న తమ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వం స్పందించి క్షౌ రవృత్తి సంఘాలకు మౌలిక వసతులు కలుగజేయాలని, వారి అభివృద్ధికి చేయూత ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలోని 11 మండలాల్లో క్షౌ రవృత్తిదారుల ఎదుర్కొంటున్న సమస్యలు, చేపట్టాల్సిన సంక్షేమ కార్యక్రమాలపై సదస్సులో చర్చించనున్నట్టు తెలిపారు. శ్రీనివాస్, అప్పారావు, మణికంఠ, తేజ, మురళి, మృత్యుంజయమోహన్, శివ, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' కలయిక



మడేరు జలపాతం వద్ద సమావేశమైన పూర్వ విద్యార్థులు

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1987–88 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా కలసి సందడి చేశారు. అలనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఒకరికొకరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా గురువారం సమావేశమయ్యారు. విందు భోజనం ఏర్పాటు చేసుకొన్నారు. అనంతరం సమీపంలోని మడేరు జలపాతం వద్ద సందడి చేశారు. ఇక్కడున్న భ్రమరాంభిక మల్లికార్జునస్వామి వారి ఆలయంలో పూజలు చేశారు. రోజంతా సరదాగా గడిపారు. పూర్వ విద్యార్థులు సత్యనారాయణ, బుజ్జి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, లలిత, హేమలత, పద్మజ, శేషారత్నం, జాన్సీ, రమణ, రాజు, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా హైవే పనులు



చాపరాయి వద్ద రోడ్డుపై మార్కింగ్ పనులు



ఫుట్‌పాత్‌లపై టైల్స్ ఏర్పాటుచేస్తున్న కార్మికులు

డుంబ్రిగుడ: మండలంలోని జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అరకులోయ మండలం కొత్తబల్లుగుడ నుంచి డుంబ్రిగుడ మండలం గొందిగుడ వరకు సుమారు 27 కిలోమీటర్లు రోడ్డును లంబసింగి, కేడీ పేట, జడ్డంగిలలో పనులను ఎస్‌ఆర్‌సీ సంస్థ చేపడుతుంది.

ఇందులో భాగంగా డుంబ్రిగుడ చాపరాయి వద్ద గురువారం రోడ్డు మార్కింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదే విధంగా మండల కేంద్రంతో పాటు అరకు, కించుమండలలో డ్రైనేజీలో ఏర్పాటు చేసి ఫూట్‌పాత్ నిర్మాణంలో టైల్స్‌ను అమర్చి కొత్త రూపురేఖలు తీసుకు వస్తున్నారు.